# రెండో ప్రపంచ యుద్ధంలో రష్యా



తోలేటి జగన్మోహనరావు

# రెండో ప్రపంచ యుద్ధంలో రష్యా

తోలేటి జగన్మోహనరావు

ప్రచురణ

సూర్య ప్రచురణలు

హైదరాబాదు

# రెండో ప్రపంచ యుద్ధంలో రష్యా

తోలేటి జగన్మోహనరావు

ప్రథమ ముద్రణ: 2005

వెల: రూ. 150/- $ 15

© తోలేటి జగన్మోహనరావు

**ముఖచిత్ర రూపకల్పన**

నర్సిం (ఇండియా టుడే)

**టైప్ సెట్**

లిటరసీ హౌస్, ఆంధ్రమహిళా సభ,
విద్యానగర్, హైదరాబాదు - 500 007
ఫోన్: 27098406, 27096464

**ముద్రణ**

విప్ల కంప్యూటర్ సర్వీసెస్
నల్లకుంట, హైదరాబాదు - 500 044
ఫోన్: 27676910స 55348445

**ప్రతులకు**

**సూర్య ప్రచురణలు**

ఫ్లాట్ నం. 21, ప్లాట్ నం 1& 4
సూర్య సరోజ్ అపార్ట్‌మెంట్స్, హుడా కాంప్లెక్స్,
హైదరాబాదు - 500 035, ఫోన్: 24047889

**నవోదయ బుక్‌హౌస్**

ఆర్యసమాజ్ మందిర్ ఎదురుగా
కాచిగూడ చౌరస్తా, హైదరాబాదు - 500 027
ఫోన్: 24562387

**విశాలాంధ్ర బుక్‌హౌస్ (అన్ని శాఖలు)**

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

చిక్కడపల్లి, హైదరాబాదు - 500 020

# విషయ సూచిక


| | | పేజీ నం. |
|---|---|---|
| తొలి పలుకు | ... | v |
| **అధ్యాయం ఒకటి** | ... | **1** |
| పూర్వ రంగం | | |
| **అధ్యాయం రెండు** | ... | **27** |
| జర్మన్ మెరుపుదాడి - తొలి దినాలు | | |
| **అధ్యాయం మూడు** | ... | **65** |
| మాస్కో యుద్ధం | | |
| **అధ్యాయం నాలుగు** | ... | **90** |
| లెనిన్‌గ్రాడ్ దిగ్బంధం | | |
| **అధ్యాయం అయిదు** | ... | **115** |
| 1942 వసంత కాలం నుంచి స్టాలిన్‌గ్రాడ్ వరకూ | | |
| **అధ్యాయం ఆరు** | ... | **127** |
| స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం | | |
| **అధ్యాయం ఏడు** | ... | **163** |
| స్టాలిన్‌గ్రాడ్ నుంచి కుర్స్క్ వరకూ...... | | |
| **అధ్యాయం ఎనిమిది** | ... | **175** |
| జర్మన్ ఆక్రమణలో సోవియట్ యూనియన్..... | | |
| **అధ్యాయం తొమ్మిది** | ... | **202** |
| నూతన సామాజిక చైతన్యం | | |
| **అధ్యాయం పది** | ... | **225** |
| బెర్లిన్ పతనం | | |
| **అనుబంధం ఒకటి** | ... | **240** |
| స్టాలిన్ | | |
| **అనుబంధం రెండు** | ... | **287** |
| మేం వెడుతున్నాం | | |
| **అనుబంధం మూడు** | ... | **289** |
| నేటి రష్యా | | |
| ముఖ చిత్రం గురించి | ... | **291** |
| BIBLIOGRAPHY | ... | **293** |

## అధ్యాయం ఒకటి

# పూర్వ రంగం

సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధాన ఉచ్చదశ. ఈ దశలో పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలన్నీ తీవ్ర స్థాయికి చేరుకుంటాయి. సామ్రాజ్యవాదానికి ఆవల ప్రజాపోరాటాలే, విప్లవాలే. ఆ కారణంగా సామ్రాజ్యవాదాన్ని మరణ శయ్య మీద ఉన్న పెట్టుబడిదారీ విధానంగా వర్ణించాడు లెనిన్. సోషలిస్టు శిబిరం కూలిపోయి, అమెరికన్ సామ్రాజ్యవాదం ఎదురులేకుండా ప్రపంచమంతా వ్యాపిస్తున్న ఈ కాలంలో లెనిన్ మాటలలోని సత్యం స్పష్టంగా కనుపించకపోవచ్చు కాని భవిష్యత్తులో ప్రపంచ వ్యాపితంగా విరుకుచు పడబోయే విముక్తి పోరాటాలు, విప్లవాలు ఈ సత్యాన్ని రుజువు చేస్తాయి.

సామ్రాజ్యవాద దశలో పెట్టుబడి దారీ దేశాలు, ముడి సరుకులకోసం, మార్కెట్ కోసం, వలసలకోసం, ప్రపంచాన్ని పంచుకోవడానికి తమలో తాము కలహిస్తూ ప్రపంచాన్ని మారణ హోమంలోకి నెట్టుతాయి. ఇరవైయ్యవ శతాబ్దంలో సామ్రాజ్యవాద దేశాల మధ్య కలహాలు రెండు మహా సంగ్రామాలకు దారి తీశాయి. ఈ రెండు ప్రపంచ యుద్ధాలలోనూ కోట్లమంది బలైపోయారు.

1914 నుంచి 1918 వరకు మొదటి ప్రపంచ యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో బ్రిటన్, ఫ్రాన్స్‌ల చేతిలో జర్మనీ ఓడిపోయింది.

1918, నవంబరు 10వ తేదీన బెర్లిన్ సమీపాన ఒక చిన్న పట్టణంలో, సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులైన జర్మన్ సైనికులకి జర్మనీ యుద్ధంలో ఓడిపోయిందన్న వార్త పిడుగుపాటులా తోచింది. ఆ వార్త బ్రిటిష్ గేసు దాడిలో తాత్కాలికంగా చూపు పోగొట్టుకుని చికిత్స పొందుతున్న ఓ సైనికుడిని తీవ్రంగా కదిలించి అతనిలో ప్రతీకార జ్వాలలు రగిలించింది - అతని పేరు అడాల్ఫ్ హిట్లర్.

మొదటి ప్రపంచ యుద్ధాంతంలో ప్రపంచాన్ని కుదిపివేసిన సంఘటన మరొకటి జరిగింది. 1917లో లెనిన్ నాయకత్వాన జరిగిన అక్టోబరు మహా విప్లవంతో రష్యాలో జారు ప్రభువు పాలన అంతమై, మొట్టమొదటి కార్మిక రాజ్యం ఏర్పడింది. లెనిన్ అనంతరం సోవియట్ యూనియన్‌ను నడిపించిన మహానాయకుడు స్టాలిన్.

ప్రతిభావంతులైన నేతలు చరిత్రను తమ చేతుల్లోకి తీసుకుని నడిపించినట్లు అనిపిస్తుంది కాని వారు ఆ కాలంలో సూక్ష్మంగానూ, స్థూలంగానూ అనేక స్థాయిలలో జరిగే పరిణామాలకు వారసులు, ప్రతినిధులు. జర్మనీలో హిట్లరయినా, రష్యాలో స్టాలిన్ అయినా అంతే. గొప్ప వ్యక్తులు తమ అసమాన ప్రతిభావిశేషాలతో చరిత్రగమనాన్ని త్వరితం చెయ్యగలరు లేదా తాత్కాలికంగా అడ్డగించగలరు. కాని వారిష్టం వచ్చినట్లు చరిత్రను మార్చలేరు. చరిత్రను కేవలం వ్యక్తుల చర్యలుగా మనం అర్థం చేసుకోకూడదు.

జర్మన్ సైన్యం వీరోచితంగా పోరాడగా, రాజకీయ నాయకత్వం వెన్నుపోటు పొడిచి యుద్ధాన్ని విరమించిందనే భావన జర్మన్ ప్రజలలో బలపడింది. నిజానికి యుద్ధ విరమణ అనివార్య పరిస్థితులలో సైన్యం అంగీకారంతో జరిగినదే. తరువాత జర్మన్ సైన్యం తాము యుద్ధ విరమణకు వ్యతిరేకమని చెప్పడం ప్రారంభించింది.

యుద్ధ విరమణ తర్వాత, 1919లో వెర్సయిల్స్ సంధి మీద సంతకాలు చెయ్యడం జరిగింది. సంధి షరతుల ప్రకారం జర్మనీలో కొంత భూభాగాన్ని ఫ్రాన్స్, బెల్జియం, డెన్మార్క్, పోలెండ్ దేశాలకు అప్పగించాలి. యుద్ధం ప్రారంభమవడానికి జర్మనీ తన బాధ్యత అంగీకరించి, 800 మంది జర్మన్లను యుద్ధ నేరస్తులుగా విచారణకు మిత్రదేశాలకు (బ్రిటన్, ఫ్రాన్స్‌లకు) అప్పగించాలి. యుద్ధంలో జరిగిన నష్టాలకు జర్మనీ పరిహారం చెల్లించాలి. జర్మన్లను ఆగ్రహావేశాలకు గురిచేసిన మరొక షరతు - జర్మనీ నిరాయుధం కావాలి.

ఈ షరతులు జర్మనీ అంగీకరించని పక్షంలో మిత్రదేశాలు జర్మనీ మీద యుద్ధం తిరిగి ప్రారంభిస్తాయి అని హెచ్చరించడం జరిగింది. జర్మనీ తనను తాను రక్షించుకునే స్థితిలో లేదు కనుక సంధి షరతులకు అంగీకరించక తప్పదని జర్మన్ సైన్యం కూడా భావించింది. జూన్ 28, 1919న వెర్సయిల్స్ ఒడంబడిక మీద సంతకాలు పెట్టడం జరిగింది.

ఆ నాటి నుంచీ జర్మనీ చరిత్ర గమనం మారింది. ఈ సంధిలోనే రెండో ప్రపంచ యుద్ధానికి బీజాలు పడ్డాయి. జర్మన్ ప్రజలలో అధిక భాగం వెర్సయిల్స్ సంధిని గాని, ఆ సంధికి (తప్పని సరి పరిస్థితులలో) ఒడబడిన రిపబ్లిక్ ప్రభుత్వాన్ని కాని అంగీకరించలేదు. సైన్యం కూడా రిపబ్లిక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచింది. సంధిని, రిపబ్లిక్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న వర్గాల చేతుల్లో ఆర్థిక సంపద కేంద్రీకృతమై ఉంది. పత్రికలు వారి చేతుల్లో ఉన్నాయి.

ఇటువంటి సారవంతమైన భూమిలో ప్రతీకార జ్వాలలతో రగులుతున్న హిట్లర్ భావాలు, అవి ఎంత అవాస్తవికమైనవి కాని, మొలకెత్తసాగాయి. కుట్రలు చేసి అతను క్రమంగా సర్వాధికారాలు హస్తగతం చేసుకుని జర్మనీకి 'ఫ్యూరర్' (నాయకుడు) అయ్యాడు.

జర్మన్లలో అధిక భాగం తమ విచక్షణ కోల్పోయి ఈ ఫ్యూరర్ ఎటు నడిపిస్తే అటు నడిచి జర్మనీని, ప్రపంచాన్ని మారణ హోమానికి గురిచేశారు.

## హిట్లర్ భావాలు

హిట్లర్ పదవిలోకి రాకముందు 1924లో జెయిలులో ఉండగా 'నా పోరాటం' (Mein Kampf) అన్న పుస్తకం రాశాడు. ఆ పుస్తకంలో హిట్లర్ తన సిద్ధాంతాలను, భావాలను వివరించాడు. హిట్లర్ జర్మనీ అధినేత అయిన తర్వాత ఈ పుస్తకం జర్మన్లకు బైబిలు అయింది. ప్రతీ జర్మన్ దగ్గర ఈ పుస్తకం ఉండడం పరిపాటి అయింది. ప్రపంచ నాయకత్వం కోసం తహతహలాడుతున్న జర్మనీ వినాశకరమైన ఈ భావాలను ఉత్సాహంగా స్వీకరించింది. క్లుప్తంగా అతని భావాలు ఇవి:

1. జర్మన్ జాతి ఆర్యన్ జాతి. మానవనాగరికతలో, కళల్లో, శాస్త్రాలలో, సాంకేతిక రంగంలో సాధించిన ప్రగతి అంతా ఆర్యను జాతే సాధించింది. ఆర్యనులు తక్కువ జాతులను అణచి వెయ్యడం ద్వారానే ఈ ప్రగతి సాధించగలిగారు. తక్కువ జాతులను జయించి, తను యజమాని అనే స్పృహతో నిర్దాక్షిణ్యంగా వాటిని అణచిపెట్టి ఉంచినంతకాలం ఆర్యన్ జాతి వర్ధిల్లింది. జాతులన్నీ సమానమైనవని నేషనల్ సోషలిజం (హిట్లర్ పార్టీ సిద్ధాంతం) అంగీకరించదు. ఉన్నత జాతులు తక్కువ జాతులని అణచిపెట్టి ఉంచాలి. అణచిపెట్టబడిన జాతి యజమాని స్థాయికి చేరుకున్నప్పుడు, యజమాని-బానిసల మధ్య భేదం తొలగిపోతుంది. యజమాని భాష బానిస నేర్వడం ద్వారా ఇది జరిగి ఉండవచ్చు. భాషకంటే ముఖ్యమైనది రక్తం. ఆర్యను రక్తం కలుషితమైనప్పుడు వారి పతనం ప్రారంభమైంది. ఇతర జాతుల రక్తం కలిసి ఆర్యన్ జాతి తన సంస్కృతిని కోల్పోయింది. ప్రపంచంలో ఆర్యను జాతికి చెందనివారంతా పనికిమాలిన వారే.

   హిట్లర్ జాతి విధానం ఏ మాత్రం లోకజ్ఞానం, శాస్త్ర జ్ఞానం ఉన్నవారికైనా అర్థంలేనిదిగా తోస్తుంది. కాని జర్మన్లలో తాము ఉన్నతమైన ఆర్యన్ జాతికి చెందిన వారమని, మిగిలిన జాతులని అణచి ఉంచి పాలించడానికే పుట్టామనే భావం కలిగించింది. ఇతర దేశాలమీద దాడిచేసి వాటిని దోచుకోవడానికి సైద్ధాంతిక నేపథ్యం ఇచ్చింది.

2. అన్ని దేశాలలోనూ ఉన్న జర్మన్లను ఐక్యం చెయ్యాలి. జర్మనీ తన బలహీనతలను అధిగమించి ప్రపంచాధినేత కావాలి.

3. జర్మనీ ప్రపంచాధినేత ఎలా కాగలదు? మొదట ఫ్రాన్సును నాశనం చెయ్యాలి. ఫ్రాన్సును నాశనం చేసిన తర్వాత జర్మనీ తూరుపు వైపు - అంటే రష్యా వైపు

సాగాలి. జర్మనీకి జీవించడానికి స్థలం (lebensraum) కావాలి. ఈ స్థలం ఎక్కడో ఆఫ్రికాలో కాదు. ఇక్కడే, యూరోపులో కావాలి. కాని యూరోపు అంతా ఇప్పటికే వివిధ జాతులతో ఆక్రమించబడి ఉంది. అయితే ప్రకృతి ఈ ప్రాంతాన్ని ఏ జాతికీ రిజర్వుచేసి ఉంచలేదు. రాజ్యం వీరభోజ్యం. గెలుచుకున్న వాడిదే రాజ్యం. శాంతియుతంగా తమ దేశాన్ని ఆ దేశ ప్రజలు జర్మనీ వశం చెయ్యకపోతే? ప్రతిఘటిస్తే? బలవంతుడే నిలుస్తాడు. చరిత్ర జర్మనీకి ఎంతో అనుకూలంగా ఉంది. రష్యాను బోల్షివిక్కుల పరం చేసి బలహీన పరిచింది. బోల్షివిక్ రష్యా శిథిలమై కూలిపోవడానికి సిద్ధంగా ఉంది.

4. ప్రజాస్వామ్య వ్యవస్థ అర్థరహితమైనది. నాజీ జర్మనీ నాయకత్వ సూత్రం (Fuehrerprinzip) మీద నడుస్తుంది - అంటే నాయకుడి (ఫ్యూరర్) నియంతృత్వమన్న మాట. అన్ని స్థాయిలలోనూ నాయకులు పనిచేస్తుంటారు. నాయకుడికి సలహాదారులు ఉండవచ్చు కాని నిర్ణయం అతనిదే. మెజారిటీ నిర్ణయం అనే సమస్య లేదు. నాయకుడు తన పై నాయకుడికి జవాబుదారీ. పై నాయకుడి నిర్ణయాలను అమలు జరపడానికి బాధ్యుడు. నాయకుడి నిర్ణయాలను అతని అనుచరులు తూచా తప్పకుండా అమలు జరపాలి. సర్వాధికారాలు నాయకుడివే. ఆ విధంగా పైనుంచి కిందవరకూ ఒక నాయక వర్గం ఉండి పాలిస్తుంది.

క్లుప్తంగా హిట్లర్ సిద్ధాంతాలు ఇవి. ఇవి హిట్లర్ కొత్తగా సృష్టించిన సిద్ధాంతాలు కావు. ఈ సిద్ధాంతాలకు జర్మన్ చరిత్రలో చారిత్రిక, సైద్ధాంతిక, మేధోపరమైన పునాదులు ఉన్నాయి కనుకనే జర్మన్ ప్రజలలో తేలికగా ఇవి వ్యాపించాయి.

హిట్లర్ చరిత్రను హెచ్చరించలేదని ఎవరూ ఆరోపించలేరు. జర్మన్ జాతి ఆర్యను జాతి అన్నాడు. ఆ జాతి ఇతర జాతులను అణచిపెట్టి ఉంచితే కాని ఉన్నత స్థితికి చేరుకోలేదని అన్నాడు. జర్మనీ జీవించడానికి స్థలం అంటే ఇతర దేశాలను ఆక్రమించడమే అని స్పష్టంగా చెప్పాడు. పశ్చిమాన ఫ్రాన్సును ఆక్రమించాలన్నాడు. తూరుపున జకోస్లోవేకియా, పోలెండ్, రష్యాలను నాశనం చెయ్యాలన్నాడు. అన్నది అంతా ఆచరణలో పెట్టి మానవ జాతిని మారణ హోమంలోకి నెట్టాడు.

హిట్లర్ పార్టీ పేరు నేషనల్ సోషలిష్టు పార్టీ (నాజీ పార్టీ). నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో ఈ నాజీ సోషలిజంలో సోషలిజం అంత ఉంది. నాజీ సోషలిజం ప్రణాళికా విధానానికి వ్యతిరేకం, స్వేచ్ఛా వ్యాపారానికి అనుకూలం. ఒక పక్క పారిశ్రామిక వేత్తలనుంచి ఆర్థిక సహాయం పొందుతూ, సామాన్య ప్రజలను వంచించడానికి నేషనల్ సోషలిష్టులు తాము అధికారంలోకి వస్తే ధనస్వామ్యాన్ని అంతం చేస్తామని ప్రచారం చేస్తుండేవారు.

కమ్యూనిష్టులను, సోషలిష్టులను, ట్రేడ్ యూనియన్లను అణచి ఉంచుతుంది కనుక హిట్లర్ పార్టీకి పారిశ్రామికవేత్తలు సహాయం చేశారు. ముఖ్యంగా జర్మనీ ఆయుధీకరణ వలన లాభించే క్రుప్స్, ఐ. జి. ఫార్బెన్, యునైటెడ్ స్టీల్ లాంటి కంపెనీలు హిట్లర్‌కు అండగా నిలిచాయి.

జర్మన్ పారిశ్రామిక వేత్తల అండతో 1933లో హిట్లర్ జర్మన్ ఛాన్సలర్ అయ్యాడు. కుయుక్తులు, కుతంత్రాల ద్వారా సర్వాధికారాలు చేబట్టి త్వరలోనే జర్మనీకి నాయకుడు (ఫ్యూరర్) అయ్యాడు. మొదటి రెండు సంవత్సరాలలోనూ శాంతి గురించి మాట్లాడుతూ, హిట్లర్ జర్మనీని రహస్యంగా సాయుధం చెయ్యసాగాడు. సైన్యం సంఖ్య అక్టోబరు 1, 1934నాటికి మూడు లక్షలకి పెరిగింది. నావికా సైన్యం క్రూయిజర్లు, జలాంతర్గాముల నిర్మాణం చేపట్టింది. జర్మన్ వైమానిక బలగానికి రహస్యంగా శిక్షణ ఇవ్వడం మొదలైంది. శతఘ్నులు, మందుగుండు తయారు మొదలైంది. ఈ 'రహస్య కార్యక్రమం' నిజానికి రహస్యం కాదు. బ్రిటన్, ఫ్రాన్స్‌లకు తెలియకుండా ఇంత పెద్ద ఎత్తున జర్మనీ పునరాయుధీకరణ జరగదు. 1935 మార్చి 16వ తేదీన హిట్లర్ సార్వత్రిక సైనిక శిక్షణకు (Conscription) ఆదేశాలు ఇచ్చాడు. అయిదు లక్షల సైన్యాన్ని కూడా ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించాడు.

హిట్లర్ అధికారంలోకి రావడానికి ముందు 1929-34ల మధ్య ఆకలి దశాబ్దంగా వర్ణించబడిన పెట్టుబడిదారీ ఆర్థిక మాంద్య కాలంలో డెబ్భయి లక్షల నిరుద్యోగులుండేవారు. హిట్లర్ అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున పబ్లిక్ వర్క్స్ కార్యక్రమాలు మొదలు పెట్టాడు. ప్రజలకు ఉద్యోగాలు దొరకసాగాయి. జర్మనీని సాయుధం చెయ్యడానికి ప్రయత్నాలు ప్రారంభించడంతో ఆయుధ పరిశ్రమలు చురుకుగా పనిచెయ్యసాగాయి. యువకులు లక్షల సంఖ్యలో సైన్యంలో చేరసాగారు. దీర్ఘకాలిక పరిణామాలు అత్యంత ప్రమాదకరమైనవైనా, ఇటువంటి చర్యలతో నిరుద్యోగ సమస్యను చాలావరకు పరిష్కరించాడన్న పేరు తెచ్చుకున్నాడు హిట్లర్.

అవమానకరమైన, నిస్పృహతో కూడిన గతాన్ని హిట్లర్ తుడిచి పడేస్తున్నాడు. వెర్సయిల్సు సంధి సంకెళ్ళను తెంచివేసి, వివిధ దేశాలలో ఉన్న జర్మన్లను అందరినీ ఐక్యంచేసి, జర్మనీని ఒక శక్తిమంతమైన రాజ్యంగా రూపొందిస్తానని చెబుతున్న హిట్లర్‌ను జర్మన్ ప్రజలు అభిమానించారు. జర్మన్లలో అధిక భాగం కోరుకుంటున్నది అది. జర్మనీ సాధిస్తున్న 'ప్రగతి'ని చూసి జర్మన్లు గర్వించసాగారు. 1500 మైళ్ళ చక్కటి రోడ్లు నిర్మించబడ్డాయి. జర్మన్ నగరాలు పునర్ నిర్మించడానికి బ్రహ్మాండమైన పథకాలు తయారయ్యాయి. అతని నాయకత్వంలో జర్మనీ ఏకీకృతమైంది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ తలెత్తుకుని సగర్వంగా నిలబడేలా చేశాడు. జర్మన్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1905**

* * *